# వార్తలు@

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

అక్టోబర్ 2019

## కార్యక్రమాలు, అతిథులు & వార్తలు



రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ 3150 మద్దతునిచ్చిన 2019 వార్షిక డా రుస్తుం డి రంజి రోటరీ పురస్కార ఉపన్యాసాన్ని ప్రముఖ వైరాలజిస్ట్ మరియు వెల్లూరులోని క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ వైరాలజీ విభాగ పూర్వ ప్రొఫెసర్ డా టి జేకబ్ జాన్ వెలువరించారు.

గ్రామీణ నేత్ర సంరక్షణా ద్వితీయశ్రేణి వ్యవస్థలో సాధారణ అనెస్థీసియా ఇచ్చి 100+ శస్త్రచికిత్సలు చేయడం ఈ సెప్టెంబర్ నెలలో జరిగింది – ఇది విజయాలలో ఒక మైలురాయి.



కాగ్నిజెంట్ ఫౌండేషన్ ఒడిషా, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాలలోని 19జిల్లాలలో ఎల్విపిఇఐ రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ (ఆర్వోపి) కార్యక్రమానికి మద్దతును ఇస్తామని ప్రతిజ్ఞ చేసింది. ఈ భాగస్వామ్యాన్ని అధికారికం చెయ్యడానికి ఎల్విపిఇఐ బృందం మరియు ఫౌండేషన్ బోర్డ్ సభ్యులు ఒక ఒప్పందంపై సంతకాలు చేసారు.







34వ నేత్రదాన పక్షోత్సవం సందర్భంగా ప్రజలలో అవగాహన పెంచడానికి మరియు నేత్రదానానికి ప్రజలను ప్రేరేపితులను చేయడానికి కార్యక్రమాల శృంఖలలను నిర్వహించారు.

ఎన్‌టిఆర్ ట్రస్ట్ రక్తనిధి సహకారంతో ఎల్విపిఇఐ హైదరాబాద్ నిర్వహించిన ఒక రక్తదాన శిబిరంలో కంటి కాన్సరు బాధితులైన పిల్లలు మరియు ఉచిత చికిత్స పొందుతున్న రోగుల మద్దతుకై 221 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.





శ్రీ బికాష్ చంద్ర మొహంత మొదటి వర్ధంతిని పురస్కరించుకుని ఎల్విపిఇఐ భుబనేశ్వర్‌లోని ఇండియన్ ఆయిల్ సెంటర్ ఫర్ రూరల్ ఐ హెల్త్ 'అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్'కు ఆయన పేరు పెట్టారు.

భారత ఉపరాష్ట్రపతి గౌరవనీయులైన శ్రీ ఎం వెంకయ్యనాయుడు హైదరాబాద్ పిఎంఐ పెర్ల్ సిటీ ఛాప్టర్ నిర్వహించిన ఒక సమావేశంలో ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌పైన ఒక పుస్తకం బ్రెయిలీ వర్షన్ విడుదల చేసారు. ఎల్విపిఇఐ రూపొందించిన ఈ పుస్తకం ఆడియో ఫార్మాట్ కూడా విడుదల చేయబడింది.

ఒడిషా ప్రభుత్వ పంచాయితీరాజ్ మరియు త్రాగునీటి విభాగంలోని స్పెషల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ రాజేష్ ప్రవకర్ పాటిల్, ఐఎఎస్ ఒక అతిథి ఉపన్యాసాన్ని వెలువరించారు.

## వార్షికోత్సవాలు

తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్‌లలో విస్తరించి ఉన్న 13 దృష్టి కేంద్రాలు ఈ నెల తమ వార్షికోత్సవాలను జరుపుకున్నాయి. అందులో మూడు 15 సంవత్సరాల సేవను పూర్తిచేసుకున్నాయి.



## పురస్కారాలు మరియు గౌరవాలు

### ఎల్విపిఇఐ గర్వించదగిన క్షణం



డా మొహమ్మద్ జావేద్ అలీ విజ్ఞానం మరియు సాంకేతికతలలో తన అత్యుత్తమ తోడ్పాటుకు 'వైద్య శాస్త్రాల' శ్రేణిలో గౌరవప్రదమైన శాంతి స్వరూప్ భట్నాగర్ పురస్కారాన్ని గెలుచుకున్నారు.

ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసర్చ్ (సిఎస్ఐఆర్) ప్రతి సంవత్సరం ప్రదానం చేస్తుంది. భారతదేశంలో ఇది అత్యుత్తమ బహుళవిభాగ వైజ్ఞానిక పురస్కారంగా పరిగణించబడుతున్నది. ఎల్విపిఇఐకి ఇది 4వ భట్నాగర్ పురస్కారం మరియు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని గెలుచుకున్న ఏకైక నేత్ర సంస్థ ఇదే.

ది వీక్ అత్యుత్తమ ఆసుపత్రుల సర్వే ఆప్తల్మాలజీ వర్గంలో ఎల్విపిఇఐ హైదరాబాద్, భుబనేశ్వర్ మరియు విశాఖపట్టణంలను క్రమానుసారంగా రెండు, పదమూడు మరియు పదిహేను స్థానాలలో శ్రేణీకరించింది.

**Ophthalmology**

| Rank | Hospital | City |
|---|---|---|
| 1 | All India Institute of Medical Sciences | Delhi |
| 2 | L V Prasad Eye Institute | Hyderabad |
| 3 | Sankara Nethralaya | Chennai |
| 5 | Narayana Nethralaya | Bengaluru |
| 6 | Aravind Eye Hospital | Coimbatore |
| 7 | Sankara Eye Hospital | Bengaluru |
| 8 | Centre for Sight | Delhi |
| 9 | Postgraduate Institute of Medical Education and Research | Chandigarh |
| 10 | Christian Medical College | Vellore |
| 11 | Sankara Eye Hospital, Sathy Road | Coimbatore |
| 12 | Dr. Agarwal's Eye Hospital | Chennai |
| 13 | L V Prasad Eye Institute | Bhubaneswar |
| 15 | L V Prasad Eye Institute | Visakhapatnam |

**డా మహేష్ భారతి:**

గ్లకోమా సొసైటీ ఆఫ్ ఇండియా వార్షిక సమావేశంలో 'అత్యుత్తమ విడియో' పురస్కారాన్ని గెలుచుకున్నారు.

**డా సుభద్రా జలాలీ:**

ఆదిత్య జ్యోత్ ఫౌండేషన్ 'ప్రత్యేక గుర్తింపు పురస్కారం'చే గౌరవించబడ్డారు.

**డా గణేష్ బాబు జొన్నదుల:**

యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ నుంచి పిహెచ్ డీ పట్టా పొందారు.

**డా శ్రీనివాస్ మర్మముల:**

(ఎ) లయన్స్ క్లబ్స్ ఇంటర్‌నేషనల్ ఫౌండేషన్ నుంచి సైట్ ఫస్ట్ పరిశోధనా గ్రాంటు అందుకున్నారు.

(బి) 'డా వైఎస్ఆర్ కంటి వెలుగు ప్రాజెక్ట్'లో టెక్నికల్ కమిటీకి సభ్యుడిగా నియమితులయ్యారు.

**డా ఆషిక్ మొహమ్మద్:**

'నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ – ఇండియా' లో సభ్యుడిగా ఎన్నికయ్యారు.

**డా సోమశిల మూర్తి:**

యూవియైటిస్ సొసైటీ ఆఫ్ ఇండియా వార్షిక సమావేశంలో శ్రీ పేపరుకు 'డా కార్ల్ హెర్బోర్ట్ ట్రావెల్ పురస్కారం' గెలుచుకున్నారు.

# పరిశోధనా దృష్టి



డా విశాల్ రమేష్ రావల్ రచించి, ఇండియన్ జర్నల్ ఆఫ్ ఆప్తల్మాలజీలో ప్రచురితమైన ఒక వ్యాసం కంటి రెటీనాను నష్టపరిచే 'కోరొయ్డల్ హేమాంజియోమా (నిరపాయమైన కణితి)' మెరుగైన నిర్ధారణలో అంతర్దృష్టులను అందిస్తున్నది మరియు ఈ సమస్యకు చికిత్స చేయడంలో ఏ రకమైన లేజర్ చికిత్స అత్యుత్తమంగా పనిచేస్తుందో నిర్ణయించుకోవడంలో సహాయపడుతుంది.

ఎల్విపిఇఐలోని చైల్డ్‌సైట్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో యూనివర్సిటీ ఆఫ్ హాంబర్గ్‌కు చెందిన బయోలాజికల్ సైకాలజీ అండ్ న్యూరోసైకాలజీ లాబొరేటరీ జన్మసిద్ధ శుక్లంవలన అంధులై, క్లిష్టమైన వయస్సు దాటిపోయిన తరువాత శస్త్రచికిత్స చేయబడిన పిల్లలలో మెదడు పనితీరుయొక్క వివిధ అంశాలను అర్థంచేసుకునేందుకు ఒక అధ్యయనాన్ని నిర్వహించింది. జర్నల్ సైకలాజికల్ సైన్స్‌లో ప్రచురించబడిన దీని ఫలితాలు అటువంటి పిల్లల దృష్టి మరియు నరాల సంబంధిత పునరావాసంలో సహాయపడతాయి.

## విద్య: నిరంతర వైద్య విద్య, వర్క్ షాపులు



మిడిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా కౌన్సిల్ ఆఫ్ ఆప్తల్మాలజీ అంతర్జాతీయ కాంగ్రెస్‌లో ఎల్విపిఇఐ ఫాకల్టీ రెండురోజుల నైపుణ్యాల బదిలీ కోర్సును నిర్వహించారు. ఇందులో హాండ్స్-ఆన్ వెట్ లాబ్ సెషన్లు, విడియో-సహాయక శస్త్రచికిత్స శిక్షణా కోర్సులు మరియు కార్నియా, గ్లకోమా, రెటీనా, మెల్లకన్ను, న్యూరో ఆప్తల్మాలజీ మరియు యూవియైటిస్‌లపై ప్రత్యేక 'క్లినికల్ అండ్ సర్జికల్ పెరల్స్' సెషన్లు నిర్వహించబడ్డాయి.



'మాస్టరింగ్ ఎల్విపిఇఐ బోస్టన్‌సైట్ స్క్లరల్ & ప్రోజ్' వర్క్‌షాపు 2వ ఎడిషన్లో స్క్లరల్ లెన్సుల అమరికపై సెషన్లు మరియు ఎల్విపిఇఐ-బోస్టన్‌సైట్ తయారుచేసే లాబ్ సందర్శన ఉన్నాయి.



ఎల్విపిఇఐ మరియు ఇండియా విజన్ ఇన్‌స్టిట్యూట్‌ల ఉమ్మడి కార్యక్రమమయిన 40వ దృష్టిమాంద్య అవగాహనా కార్యక్రమం పాల్గొన్నవారికి వైద్యవిధానంలో దృష్టిమాంద్యాన్ని మరియు పునరావాస సేవలను ఏవిధంగా సమన్వయపరచడంపై అవగాహన కల్పించింది.



ఎల్విపిఇఐ పూర్వ విద్యార్థులు మరియు ఫెల్లోలతోసహా 11మంది ఒక డిఎంఈకె (డెస్సిమెట్ మెంబ్రేన్ ఎండోథెలియల్ కెరాటోప్లాస్టీ) నైపుణ్యాల మార్పిడి కోర్సులో పాల్గొన్నారు. విడియో ఆధారిత చర్చలు, వెట్‌లాబ్‌లో హాండ్స్-ఆన్ సెషన్లు మరియు అనుభవజ్ఞులైన డిఎంఈకె సర్జన్లచే శస్త్రచికిత్స ప్రత్యక్ష ప్రదర్శన ఇందులోని ముఖ్యాంశాలు. ఈ క్లిష్టమైన మరియు ప్రత్యేక ప్రక్రియను వారి శస్త్రచికిత్స ఆచరణకు విజయవంతంగా జోడించడంవైపు ఇది ఒక అడుగు దగ్గరగా తీసుకువెళ్ళింది.

## దృష్టి వైకల్యం మరియు దృష్టిమాంద్యం ఉన్నవారికి సాధికారత

చదవడానికి మరియు రాయడానికి డిజిటల్ కంటెంటును పొందడానికి వారిని వివిధ సహాయక సాంకేతికత ఎంపికలలో ఈ క్రిందివాటిద్వారా శిక్షితులను చేయడం:

- నేషనల్ సింప్లీ రీడింగ్ విత్అవుట్ సీయింగ్ కాన్ఫరెన్స్ & ఎగ్జిబిషన్: శ్రీ దీపేంద్ర మనోచా, ఛైర్మన్, డైసీ ఫోరం అతిథి ఫాకల్టీ, మరియు శ్రీ రామం ఆత్మకూరి, ఎగ్జిక్యూటివ్ వైస్-ఛైర్, ఎల్విపిఇఐ మరియు కుమారి పుష్పలత, అసిస్టెంట్ కమీషనర్ డిసెబిలిటీ వెల్ఫేర్, తెలంగాణ ముఖ్య అతిథులు.



- చదవడానికి సౌలభ్యత – ఒక బుక్ షేర్: డా హోమియర్ ముబెడ్జి, రీజినల్ హెడ్ ఆఫ్ ఏషియా అండ్ ఆఫ్రికా, బెనెటెక్ మరియు కుమారి జైనబ్ చినకంవాలా, మెంబర్‌షిప్ హెడ్, బుక్ షేర్ అతిథి ఫాకల్టీగా వచ్చారు.





స్మార్ట్‌ఫోన్ యాక్సెసిబిలిటీ వర్క్‌షాప్ టాక్ బాక్ మరియు ఇతర ఫోన్-ఆధారిత అప్లికేషన్లను ఉపయోగించే సాధారణ చోదన ఉపకరణాలతో కూడిన ఆండ్రాయిడ్ ఆధారిత సహాయక సాంకేతికతపై కేంద్రీకరించింది.

## అంతర్గత శిక్షణా కార్యక్రమాలు



- విజన్ టెక్నీషియన్లకు నిరంతర వృత్తి అభివృద్ధి కార్యక్రమం
- ఫెల్లోలకు మరియు రెసిడెంట్లకు శుక్లంపై 19వ ఎగ్జిట్ కాంపిటెన్సీ శిక్షణ


## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఈ-మెయిల్ : info.hyd@lvpei.org

శ్రీ మిథు తుల్సి ఛానాయ్ ప్రాంగణం
పాటియా, భువనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ-మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ-మెయిల్: info.vizag@lvpei.org

కోదే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ-మెయిల్: KVC-appointment@lvpei.org